గ్రూప్ - 2 కరెంట్ అఫైర్స్ స్పెషల్

జూన్ 2011 - జూన్ 2012

క్రీడలు

- ప్రపంచ వ్యాప్తంగా ఫుట్‌బాల్ క్రీడను నిర్వహించే 'ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డీ ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఫిఫా)' అధ్యక్షుడిగా సెప్ బ్లాటర్ తిరిగి ఎన్నికయ్యారు.
- 65వ సీనియర్ నేషనల్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ 'సంతోష్ ట్రోఫీ' ని పశ్చిమ బెంగాల్ జట్టు గెలుచుకుంది. ఈ టోర్నీ చరిత్రలో మొత్తం మీద 31వ సారి ఈ కప్‌ను గెలుచుకుంది.
- ఫ్రెంచ్ ఓపెన్-2011 విజేతల వివరాలు.. **పురుషుల సింగిల్స్:** రాఫెల్ నాదల్(స్పెయిన్) **మహిళల సింగిల్స్:** చైనాకు చెందిన నా లీ.
- వింబుల్డన్-2011 **పురుషుల సింగిల్స్ విజేత:** నొవాక్ జొకోవిచ్ (సెర్బియా) **మహిళల సింగిల్స్:** పెట్రా క్విటోవా (చెక్‌రిపబ్లిక్).
- ఆంధ్రప్రదేశ్‌కు చెందిన చెస్ క్రీడాకారిణి ద్రోణవల్లి హారికకు గ్రాండ్ మాస్టర్ హోదా దక్కింది. భారత్ నుంచి ఈ గౌరవాన్ని దక్కించుకున్న రెండో క్రీడాకారిణిగా.. ప్రపంచంలో 23వ క్రీడాకారిణిగా గుర్తింపు పొందింది. 2002లో రాష్ట్రానికి చెందిన కోనేరు హంపి భారత్ తరపున మహిళల విభాగంలో తొలి గ్రాండ్‌మాస్టర్‌గా అవతరించింది.
- 2011 క్రీడా అవార్డుల వివరాలు.. **రాజీవ్ ఖేల్ రత్న:** గగన్ నారంగ్ (క్రీడా రంగంలో అత్యున్నత అవార్డు, ఆంధ్రప్రదేశ్-షూటర్). **అర్జున్ అవార్డులు:** గుత్తా జ్వాల (ఆంధ్రప్రదేశ్-బ్యాడ్మింటన్);జహీర్ ఖాన్(క్రికెట్); రాహుల్ బెనర్జీ(ఆర్చరీ); ప్రీజా శ్రీధరన్ (అథ్లెటిక్స్); **ద్రోణాచార్య అవార్డులు:** ఇనుకుర్తి వేంకటేశ్వర రావు(ఆంధ్రప్రదేశ్); దేవేందర్ కుమార్ రాథోర్ (జిమ్నాస్టిక్స్); **ధ్యాన్ చంద్ అవార్డులు:** షబ్బీర్ అలీ (ఆంధ్రప్రదేశ్-ఫుట్‌బాల్); సుశీల్ కోహ్లి (స్విమ్మింగ్); రాజ్ కుమార్ (రెజ్లింగ్)
- భారత క్రికెట్ జట్టు కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనికి ఇంగ్లండ్‌కు చెందిన మాంట్‌ఫోర్డ్ యూనివర్సిటీ ఆగస్టు 29న డాక్టరేట్ ప్రదానం చేసింది.
- వరల్డ్ చెస్ చాంపియన్‌షిప్‌ను రష్యాకు చెందిన పీటర్ స్విడ్లెర్ గెలుచుకున్నాడు. ఖాంటీమాన్‌స్కీలో జరిగిన గేమ్‌లో అలెగ్జాండర్ గ్రిస్చుక్(రష్యా)ను ఓడించాడు.

- యూఎస్ ఓపెన్ మహిళ టెన్నిస్ సింగిల్ టైటిల్‌ను ఆస్ట్రేలియాకు చెందిన సమంతా స్టోసర్ గెలుచుకుంది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను నొవాక్ జొకొవిక్ (సెర్బియా) గెలుచుకున్నాడు. ఈయన ఫైనల్లో స్పెయిన్‌కు చెందిన నాదల్‌ను ఓడించాడు. ఇది జొకొవిక్‌కు మొదటి యూఎస్ టైటిల్, మూడో గ్రాండ్ స్లామ్ టైటిల్.
- పాకిస్థాన్‌కు చెందిన మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ ఆత్మకథ 'కాంట్రవర్సియల్లీ యువర్స్' పుస్తకాన్ని సెప్టెంబర్ 23న న్యూఢిల్లీలో ఆవిష్కరించారు.
- ఇరానీ ట్రోఫీ క్రికెట్ చాంపియన్‌షిప్‌ను రెస్టాఫ్ ఇండియా జట్టు గెలుచుకుంది.
- చాంపియన్స్ లీగ్ టీ 20 క్రికెట్ టోర్నమెంట్‌ను ముంబై ఇండియన్స్ జట్టు కైవసం చేసుకుంది.ఫైనల్లో రాయల్ చాలెంజర్స్‌ను బెంగళూరు ఓడించింది.
- ఫెడ్‌కప్ టెన్నిస్ టైటిల్ చెక్ రిపబ్లిక్ సొంతమైంది. మాస్కోలో నవంబర్ 6న జరిగిన ఫైనల్లో రష్యాపై గెలిచింది. చెకోస్లొవేకియా నుంచి విడిపోయాక తొలిసారి చెక్ రిపబ్లిక్‌కు ఫెడ్ కప్ దక్కింది.
- స్పాట్ ఫిక్సింగ్‌కు పాల్పడిన పాకిస్థాన్ క్రికెటర్లు సల్మాన్ భట్, మహ్మద్ ఆసిఫ్, మహ్మద్ ఆమిర్‌లకు లండన్ కోర్టు నవంబర్ 3న శిక్షలను ఖరారు చేసింది.
- భారత క్రికెట్ జట్టు కెప్టెన్ ఎం.ఎస్.ధోని, షూటర్, ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత అభినవ్ బింద్రా లకు భారత టెరిటోరియల్ ఆర్మీలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదా లభించింది. దీంతో ఇప్పటి వరకు టెరిటోరియల్ ఆర్మీలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదా పొందిన వారి జాబితా 17కి చేరింది. క్రికెటర్ కపిల్ దేవ్, మళయాల నటుడు మోహన్‌లాల్ తదితరులు ఈ జాబితాలో ఉన్నారు.
- జమైకాకు చెందిన స్ప్రింటర్ ఉస్సేన్ బోల్ట్, ఆస్ట్రేలియా పరుగుల రాణి శాలీ పియర్సన్‌లను 2011 'అథ్లెట్స్ ఆఫ్ ది ఇయర్'గా ఐఏఏఎఫ్ ఎంపిక చేసింది.
- ఆస్ట్రేలియాలోని గోల్డ్‌కోస్ట్ నగరం 2018 కామన్‌వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. 2010లో ఈ క్రీడలకు న్యూఢిల్లీ వేదికగా నిలిచింది. 2014లో స్కాట్లాండ్‌లోని గ్లాస్గో నగరం ఆతిథ్యం ఇవ్వ నుంది.
- బీసీసీఐ 2010-11 సంవత్సరానికి వార్షిక అవార్డులను ప్రకటించింది. వివరాలు..**పాలీ ఉమ్రిగర్ ట్రోఫీ (భారత ఉత్తమ క్రికెటర్):** రాహుల్ ద్రవిడ్**మాధవ రావు సింధియా అవార్డు:** ఎస్.బద్రీనాథ్ (రంజీ ట్రోఫీలో అత్యధిక పరుగులు), భార్గవ్ భట్ (రంజీ ట్రోఫీలో అత్యధిక వికెట్లు)**ఎం.ఎ.చిదం బరం ట్రోఫీ(ఉత్తమ మహిళా క్రికెటర్):** జులన్ గోస్వామికల్నల్ **సి.కె.నాయుడు లైఫ్ టైమ్ అచీవ్**

మెంట్ పురస్కారం: అజిత్ వాడేకర్.

- ప్రపంచ మహిళల చెస్ చాంపియన్‌షిప్‌ను హు యిఫాన్ (చైనా) గెలుచుకుంది. యిఫాన్‌కు వరుసగా ఇది రెండో టైటిల్.
- డేవిస్ కప్ టెన్నిస్ టైటిల్‌ను స్పెయిన్ సొంతం చేసుకుంది. స్పెయిన్ ఈ టైటిల్‌ను గెలుచుకోవడం ఇది ఐదోసారి.
- ప్రపంచంలో అత్యుత్తమ హాకీ ఆటగాడికి ఏటా ప్రదానం చేసే ప్రతిష్టాత్మక ఎఫ్‌హెచ్‌ఐ ప్లేయర్ ఆఫ్ ద అవార్డుకు ఆస్ట్రేలియాకు చెందిన జేమీ డ్వాయర్ ఎంపికయ్యాడు.
- **సెహ్వాగ్ రికార్డ్:** భారత్-వెస్టిండీస్‌ల మధ్య వన్డే సిరీస్‌లో భాగంగా ఇండోర్‌లో డిసెంబర్ 8న జరిగిన మ్యాచ్‌లో భారత కెప్టెన్ వీరేంద్ర సెహ్వాగ్ 219 పరుగులు సాధించాడు. తద్వారా వన్డేల్లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ సాధించిన క్రికెటర్‌గా సెహ్వాగ్ రికార్డు సృష్టించాడు. ఇది వరకు ఈ రికార్డు సచిన్ టెండూల్కర్(200 పరుగులు) పేరిట ఉంది.
- ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ ప్రెస్ అసోసియేషన్(ఏఐపీఎస్) 'ఫెయిర్ ప్లే' పురస్కారానికి భారత క్రికెట్ జట్టు కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ ఎంపికయ్యాడు. ఈ అవార్డుకు ఎంపికైన తొలి క్రికెటర్ ధోనీ. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన చెస్ క్రీడాకారుడు రోహిత్ లలిత్ బాబుకు గ్రాండ్ మాస్టర్ హోదా లభించింది. రాష్ట్రం నుంచి హంపి, హరికృష్ణ, హారికలకు ఇప్పటికే ఈ హోదా దక్కింది.
- **2011 ఫిఫా అవార్డులు: ప్లేయర్ ఆఫ్ ది ఇయర్:** లియోనెల్ మెస్సీ(అర్జెంటీనా). **ఉమెన్ ప్లేయర్ ఆఫ్ ది ఇయర్:** హోమారె సావా(జపాన్). **కోచ్ ఆఫ్ ది ఇయర్:** పెప్ గార్డియోలా(బార్సిలోనా)
- దేశవాళీ క్రికెట్‌లో ప్రతిష్టాత్మకమైన రంజీ ట్రోఫీని రాజస్థాన్ జట్టు గెలుచుకుంది. ఫైనల్లో తమిళనాడు జట్టును ఓడించింది.
- ఆస్ట్రేలియా ఓపెన్ 2012 విజేతల వివరాలు..**పురుషుల సింగిల్స్:** నొవాక్ జొకోవిచ్ (సెర్బియా). ఫైనల్లో రఫెల్ నాదల్(స్పెయిన్)ను ఓడించాడు. అత్యంత సుదీర్ఘంగా (5 గంటల 53 నిమిషాలు) సాగిన గ్రాండ్‌స్లామ్ ఫైనల్ మ్యాచ్ ఇదే.**మహిళల సింగిల్స్:** విక్టోరియా అజరెంకా (బెలారస్). **పురుషుల డబుల్స్:** లియాండర్ పేస్ (భారత్)-రాడెక్ స్టెపానెక్ (చెక్ రిపబ్లిక్) జంట. ఈ విజయంతో డబుల్స్ విభాగంలో అన్ని గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ (ఆస్ట్రేలియన్, ఫ్రెంచ్, వింబుల్డన్, యూఎస్ ఓపెన్) సాధించి 'కెరీర్ గ్రాండ్‌స్లామ్' పూర్తి చేసుకున్న తొలి భారతీయుడిగా పేస్ చరిత్ర సృష్టించాడు.

- **లారెస్ స్పోర్ట్స్ అవార్డుల వివరాలు..** స్పోర్ట్స్ మ్యాన్ ఆఫ్ ది ఇయర్–నొవాక్ జొకోవిచ్(టెన్నిస్ –సెర్బియా)బెస్ట్ టీమ్ ఆఫ్ ది ఇయర్–ఎఫ్‌సీ బార్సిలోనా(ఫుట్‌బాల్) స్పోర్ట్స్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్–వివియన్ చెరియట్(కెన్యా–డిస్టెన్స్ రన్నర్)
- భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్‌కు హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కింది.
- దులీప్ ట్రోఫీ క్రికెట్ టైటిల్‌ను ఈస్ట్‌జోన్ గెలుచుకుంది. దేవధర్ ట్రోఫీని వెస్ట్‌జోన్ గెలుచుకుంది.
- సచిన్ టెండూల్కర్‌కు క్రిక్ ఇన్ఫో అవార్డు లభించింది. సచిన్ టెండూల్కర్‌కు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ (ఎస్‌సీజీ) లో గౌరవ జీవిత కాల సభ్యత్వం లభించింది. ఈ సభ్యత్వానికి సంబంధించిన అవార్డును సిడ్నీలో ఫిబ్రవరి 25న సచిన్‌కు ప్రదానం చేశారు.ఇందులో సభ్యత్వం పొందిన తొలి విదేశీ క్రీడాకారుడు సచిన్ టెండూల్కర్.
- భారత క్రికెట్ క్రీడాకారుడు రాహుల్ ద్రావిడ్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలగుతున్నట్లు మార్చి 8న ప్రకటించాడు.
- ప్రతిష్టాత్మక ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్(ఈపీఎల్) ఫుట్‌బాల్ టైటిల్‌ను 44 ఏళ్ల విరామం తర్వాత మాంచెస్టర్ సిటీ జట్టు గెలుచుకుంది.